**మంచిమాట**

ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం... ఎన్నటికీ శాశ్వతం కావు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

ఆదివారం, 01 మార్చి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 103


# కాకినాడ జిల్లాలో భారీ పేలుడు..
# 21 మంది మృతి..?

**కాకినాడ జిల్లా :** ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం–జి.మే డుపాడు మధ్య భారీ పేలుడు సంభవించింది. ఒక బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో 18 మందికిపైగా మరణించినట్లు సమాచారం. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది.ఘటనా స్తలంలో ఇంకా భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రమాద స్థలంలో ఇంకొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇది స్తానికుల నుంచి అందిన ప్రాథమిక సమచారం. అయితే, మృతులు, క్షతగాత్రుల విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు పొలాల్లోకి ఎగిసిపడ్డాయి. అక్కడ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు సమయంలో అక్కడ 20 మందికిపైగా కార్మికులు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ప్రభావంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ఇంకా పేలుడు కొనసాగుతోంది. పరిమితికి మించి బాణాసంచా తయారు చేయడం వల్లే ఈ ఘటన అని ప్రాథమిక అంచనా.స్థానిక పెదపూడి రోడ్డులోని పొలాల్లో అడపా నాని కుటుంబ సభ్యులు ఒక బాణాసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఈ తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. పేలుడు పదార్థాలు అక్కడే ఉండటంతో మంటలు ఎగసిపడుతున్నాయి.



సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మంటలు అదుపులోకి తేవడం కష్టంగా మారింది. భారీ పేలుడు శబ్దాలు రావడంతో స్తానికులు భయాందోళనకు గురయ్యారు.

## దేశవ్యాప్తంగా HPV వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ




**న్యూ ఢిల్లీ :** దేశంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం నేడు ఒక చారిత్రాత్మక అడుగు వేస్తోంది.ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) బారి నుండి బాలికలను రక్షించేందుకు ఉద్దేశించిన ఉచిత హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా పంపిణీ కార్యక్రమం (ఫిబ్రవరి 28, శనివారం) దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ బృహత్తర వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు.ప్రధాని మోదీ అజ్మీర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇంకా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

# విద్యా కమిషన్ సిఫారసులతో
# పేద విద్యార్థులు విద్యకు దూరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు.పేద విద్యార్థులు విద్యకు దూరం..విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులకు అవమానం..ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే
# అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణ ఉంటుందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి (జవీ =వఝుత్ష్ఠ =వసఎ) వ్యాఖ్యా నించారు. మార్చి 4వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ సమావేశం నిర్వహణపై కొన్ని విమర్శలు వచ్చాయని.. కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. ఇవాళ (శనివారం) సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సీఎం రేవంత్‌రెడ్డి సవ ూవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రణాళికాబద్ధంగా జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్‌లుగా విభజించామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని.. ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో తెలంగాణ.. దేశానికే ఆదర్శంగా ఉండాలని.. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.శాఖలపై అవగాహన ఉండాలి..'సేవా రంగంలో వస్తున్న పెను మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. శాఖలపై ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన ఉండాలి. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు.. అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు. ప్రతి శాఖకూ సొంత



భవనం ఉండాలి.. బడ్జెట్ ప్రతిపాదనలో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ప్రతి శాఖ దృష్టి పెట్టాలి.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. సర్వీస్ సెక్టార్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి.. ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులూ జరిగేలా చూడాలి. ఈ ఫైల్ విధానం ఉండాలి. నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు , పెట్టుబడులు గ్రౌండ్ కావాలి. పాత కాలం సర్వర్లను అప్‌డేట్ చేసుకోవాలి. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి.. ఇందులో సాంకేతికతను వినియోగించుకోవాలి. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టాలి. ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని మార్చబోతోంది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి..మూసీనది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 'డిజిటల్ గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలి. నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించాలి. వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాం. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు మెరుగుపడాలి. ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి. ప్రతి సెక్రటరీ తమ శాఖలల్లో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు జరగబోతుంది. జూన్ 2వ తేదీ వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2వ తేదీ తెలంగాణకు పండుగ.. పండుగను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. ప్రతి అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి.. మినహాయింపులు ఉండవు. శాఖల మధ్య ఉండాలి. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కోకాపేటలో రాజశ్యామల ఆలయాన్ని
# ఖాళీ చేయించేందుకు యత్నం.

**రంగారెడ్డి, ఫిబ్రవరి 28:**



కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసులు చేరుకున్నారు. దీంతో ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటనపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) ఉదయమే మాజీ మంత్రి ఆలయం వద్దకు చేరుకున్నారు. పీఠం నిర్వాహకులను భయాందోళనలకు గురిచేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చడం తప్ప మరో పని లేదని ఆయన మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చారని.. ఇప్పుడు హైదరాబాద్‌లో శారదా పీఠం కూలుస్తున్నారని ఫైర్ అయ్యారు. మైనింగ్ కోసం సీఎం మేనల్లుడికి భూములు కేటాయించారని, సీఎం అల్లుడికి ఇవ్వడానికి 17 ఎకరాలు దొరికాయని ఆయన అన్నారు. శారదా పీఠానికి కేటాయించిన రెండు ఎకరాలు ఎందుకు లాక్కుంటున్నారని ప్రశ్నించారు. రాత్రి 11 గంటలకు పోలీసులు, ఎమ్మార్వో వచ్చారని.. తాను ఉదయం 8 గంటలకే స్థలానికి చేరుకున్నానని హరీశ్ రావు చెప్పారు. తాను వచ్చేసరికి పోలీసులు, ఎమ్మార్వో, ఆర్ఐ వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ హయాంలో మఠానికి భూములు కేటాయించారనే కక్షతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. సీఎంకు దేవుడు మీద నమ్మకం లేకపోవచ్చని.. మంత్రి శ్రీధర్ బాబు అయినా చెప్పాలి కదా అని ప్రశ్నించారు. ఇక్కడ పూజలు చేయొద్దని పోలీసులు ఎలా ఆపుతారు అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన
# తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ దిశగా తెలంగాణ ప్రభుత్వం శనివారం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టాం. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, కమ్యునిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం' అని అన్నారు.




# కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను
# దిగజార్చుతోంది

## - ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు 'ముస్లిం లీగ్–మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెసపై విరుచుకుపడ్డారు."భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్?లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'మరోవైపు 'మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు.కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. 'మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు.



# ఢిల్లీ మద్యం కేసుతో రాజకీయంగా నష్టపోయాం
# కానీ చివరికి గెలిచేది సత్యమే



**హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం కేసు కారణంగా గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా తీవ్రంగా నష్టపోయిందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్షతో అల్లిన కుట్ర అని, దీని వల్ల పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరగడం పట్ల స్పందిస్తూ, త్వరలోనే తమ పార్టీ నేతలపై ఉన్న మిగతా అబద్ధపు కేసులు కూడా వీగిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మద్యం కుంభకోణం అనే పేరుతో ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, తెలంగాణలో బీఆర్ఎస్ ను బలహీనపరచడానికి ప్రత్యర్థి పార్టీలు దీనిని ఒక అస్త్రంగా వాడుకున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు బాధ్యతారహితంగా చేసిన ఆరోపణల వల్ల ప్రజలు తప్పుదోవ పట్టారని ఆయన పేర్కొన్నారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని, కానీ ఈ లోపు జరిగిన ప్రచారం వల్ల పార్టీకి కోలుకోలేని రాజకీయ నష్టం జరిగిందని ఆయన వివరించారు.నేటి రాజకీయాల్లో సాక్ష్యాల కంటే ఆరోపణలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, న్యాయ ప్రక్రియ కంటే మీడియాలో వచ్చే కథనాలే ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. అయితే, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని, కవితపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ కూడా ఈ అంశంపై స్పందిస్తూ, తమ పార్టీ అధినేత కేసీఆర్ ముందుగా చెప్పినట్లుగానే కవిత ఈ కేసు నుండి 'కడిగిన ముత్యంలా' బయటకు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా వంటి నాయకులపై పెట్టిన కేసులు కూడా రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు.

# చేగుంట మోడల్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ






**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసిన చేగుంట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహ్మద్ రఫీ,వారు మాట్లాడుతూ పదవ తరగతి అనేది మొదటి మెట్టు లాంటిది మంచిగా చదవాలి భవిష్యత్తులో మీరు అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు.మీరు దేశానికి వెన్నుముక లాంటివారు అందువలన అందరు మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్, పార్టీ నాయకులు సంద్రగు సతీష్, వార్డ్ మెంబర్ లు సాయిబాబా, రవి, ఉదయ్ రాజకుమార్, తదితరులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డిపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణల తొలగింపు

**- సర్వే నంబర్లు 164, 213లలో అక్రమ కట్టడాలు నేలమట్టం.. ఎమ్మార్వో వెంకటేష్ కఠిన హెచ్చరిక**



**అమీన్పూర్, ఫిబ్రవరి : 28(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ మండలంలోని కృష్ణారెడ్డిపేట గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు శనివారం భారీ స్థాయిలో కూల్చివేశారు. మండల తహశీల్దార్ వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ నిర్వహించారు.




**కూల్చివేత వివరాలు:**
కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 164 మరియు సర్వే నంబర్ 213లలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా గదులు, బేస్‌మెంట్లు మరియు రక్షణ గోడలు నిర్మించినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగంలోకి దిగిన రెవెన్యూ సిబ్బంది, జేసీబీల సాయంతో ఆ నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేస్తున్న ఈ పనులను అధికారులు అడ్డుకుని భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**ఎమ్మార్వో వెంకటేష్ హెచ్చరిక:**
ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, “ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ఊరుకునే ప్రసక్తి లేదు. సర్వే నంబర్లు 164, 213లలో అక్రమంగా నిర్మించిన గదులు, బేస్‌మె ంట్లు మరియు గోడలను ఇప్పటికే తొలగించాం. ఆక్రమ ణదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తాం,” అని హెచ్చరించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**
అమీన్పూర్ మండల వ్యాప్తంగా ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు తెలిస్తే, వెంటనే తనకు సమాచారం అందించాలని ఎమ్మార్వో మండల ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, భూ ఆక్రమణలను అరికట్టడంలో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చేగుంట మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

**టైలర్ల సేవలు చిరస్మరణీయం ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ**







**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్**
?చేగుంట మండల కేంద్రంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలను చేగుంట టైలర్స్ యూనియన్ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుట్టుమిషన్ ఆవిష్కర్త విలియం ఎలియాస్ హోవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సమాజంలో దర్జీల పాత్ర ఎంతో కీలకమని, వ్యక్తుల వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా అందమైన దుస్తులను డిజైన్ చేసే వారి శ్రమ వెలకట్టలేనిదని కొనియాడారు. టైలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలని, ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే తక్షణమే ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందూర్గు సతీష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, టైలర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రెబ్బ ముత్యాలు, కార్యదర్శి భోగరాజు, సలహాదారులు సాయిబాబా, శ్రీనివాస్, సభ్యులు బోండ్ల రవి, నరేష్, బాలస్వామి, నరేందర్, నర్సింగరావు, స్వామి, నర్సింలు, కుమార్, నాగరాజు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు




**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మోడల్ స్కూల్లో శనివారం నాడు జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల తమ చిరు మేధాస్సుతో రూపొందించిన పలు ప్రయోగాలు భవిష్యత్ సంకేతికత పై వారికున్న పట్టు ను నిరూపించాయి ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ విద్యుత్ ఆదా మార్గాలు మరియు ఆధునిక సంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ప్రతి ప్రయోగం ఏదో ఒక సామాజిక సమస్యకు పరిష్కారం చూపేలా ఉండడం విశేషం పాఠశాల సైన్స్ విభాగం ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తల నీ వారి ఆలోచన దేశ భవిష్యత్ పై నమ్మకాన్ని కలిగిస్తుందని కొనియాడారు ఈ



కార్యక్రమంలో కరెస్పాండెంట్ చంద్రకళ మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ

**- ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్**
**- ఘనంగా ఏర్పాటు చెసిన సీఐ రవీందర్ రెడ్డి**





**జిన్నారం ఫిబ్రవరి 28: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం మండల్ పరిధిలోని బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్ ని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను పోలీస్ అధికారులు, సిబ్బంది, రాజకీయ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ పరిధిలోని అన్ని పార్టీ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.

**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్**
చేగుంట లోని స్థానిక శ్రీ కృష్ణవేణి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, ఇందులో పదవ తరగతికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా,డీఈవోగా, ఎంఈఓ, గా విద్యాశాఖ మంత్రిగా విధులు నిర్వహించి తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.ఈ సందర్భంగా





విద్యార్థిని విద్యార్థులు ఒక ఉపాధ్యాయుని యొక్క వృత్తి ,బాధ్యతలు ఎంత కఠినమో స్వయంగా బోధన అనుభవాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ద్యావ రేణుక లింగమూర్తి,డైరెక్టర్ పులబోయిన నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఉపాధ్యాయులు కృష్ణ ,నసీర్, బాలరాజ్, ప్రవీణ్ భాస్కర్,మహేష్ ,మౌనిక తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ విజ్ఞానదినోత్సవ వేడుకలు





**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్**
చేగుంట స్థానిక శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయా తరగతుల విద్యార్థులు తన ప్రతిభకు అనుకూలంగా వివిధ సైన్స్ ప్రాజెక్టులను నమూనాలను తయారుచేసి పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది.ఇట్టి ప్రదర్శనలో ఉంచిన నమూనాలను పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు తిలకించి ఎంతగానో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు ఉత్తమ బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ద్యావ రేణుక లింగమూర్తి మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ లో చేసిన గొప్ప ఆవిష్కరణలను గుర్తు చేశారు. అదేవిధంగా డైరెక్టర్ పీ.నాగరాజు మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి సైన్స్ కు సంబంధించిన నమూనాలు చేయడం వల్ల పిల్లల్లో వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు మెరుగుపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ద్యావ రేణుక లింగమూర్తి డైరెక్టర్ పులబోయిన నాగరాజు, సైన్స్ ఉపాధ్యాయులు నసీర్, మహేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు


# రుద్రారం వద్ద జాతీయ రహదారిపై మృత్యుఘోష: వరుసగా మూడు బస్సులు, కారు ఢీ.. పలువురికి తీవ్ర గాయాలు!





## ముంబై హైవేపై రక్తసిక్తమైన ప్రయాణం.. భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్

**పటాన్‌చెరు ఫిబ్రవరి : 28(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం వద్ద ముంబై జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న రెండు ఆర్టీసీ బస్సులు, ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మరియు ఒక కారు వరుసగా ఒకదానికొకటి ఢీకొనడంతో రణరంగంగా మారింది. ఈ ప్రమాదంలో సుమారు 16 మందికి పైగా ప్రయాణికులు గాయపడగా, వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



**ప్రమాదం జరిగిన తీరు:**
రుద్రారం బస్టాప్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకుంటున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన బస్సులు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సుతో పాటు సంగారెడ్డి డిపోకు చెందిన బస్సు, మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఈ ప్రమాదంలో చిక్కుకున్నాయి. అదే వేగంతో వచ్చిన ఒక కారు కూడా బస్సులను వెనుక నుండి ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది.

**హాహాకారాలు.. రక్తసిక్తమైన రహదారి:**
ప్రమాదం జరిగిన సమయంలో బస్సుల్లో ఉన్న ప్రయాణికులు భయాందోళనతో హాహాకారాలు చేశారు. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర రక్తగాయాలు కాగా, మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు.

**స్తంభించిన ట్రాఫిక్:**
ప్రమాదం కారణంగా ముంబై జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ల సాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# గాదె ఇన్నయ్య తండ్రి మృతి



**వరంగల్, ఫిబ్రవరి 28:** సామాజిక ఉద్యమకారుడు, మావోయిస్టు పార్టీ మాజీ నేత గాదె ఇన్నయ్య ఇంట వరుసగా విషాదాలు చోటు చేసుకొంటున్నాయి. శనివారం ఉదయం 6.00 గంటలకు ఇన్నయ్య తండ్రి గాదె సోలోమాన్ రెడ్డి కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంచానికే పరిమితమైన ఆయన.. ఈ రోజు ఉదయం జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండలం సాగరంలోని గాదె ఇన్నయ్య నివాసంలో మరణించారు. ఈ ఏడాది జనవరి 15వ తేదీన గాదె ఇన్నయ్య తల్లి థెరిసమ్మ మరణించిన విషయం విదితమే. తల్లి మరణం నుంచి ఆయన తేరుకోక మునుపే.. తండ్రి మృతితో గాదె ఇన్నయ్య ఇంట విషాదం నెలకొంది. చట్టం కింద గాదె ఇన్నయ్య అరెస్టయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తండ్రి మరణించడంతో.. గాదె ఇన్నయ్యను సాగరంకు తీసుకు వెళ్లేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోజే సోలోమాన్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహిస్తమని ఇన్నయ్య కుటుంబ సభ్యులు వెల్లడించారు.గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు పలువురు మరణించారు. వారిలో కొందరి స్వస్థలం ఉమ్మడి వరంగల్ జిల్లా. మావోయిస్ట్ అగ్రనేతల అంత్యక్రియలు సందర్భంగా గాదె ఇన్నయ్య పలు వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ ఖసంస్థ ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ తర్వాత ఆయన్ని అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. జఫర్‌గఢ్ మండలం రేగడి తండా గ్రామ పంచాయతీ పరిధిలో మా ఇల్లు ప్రజాదరణ పేరుతో ఒక ఆశ్రమాన్ని గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్నారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఆ ఆశ్రమంలో ఉచిత విద్యను పొందుతున్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:**తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అంది ంచేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకు ంటుంది. ఇప్పటికే కొత్త పథకాలు అమలు చేస్తోంది. తాజాగా.. తెలంగాణను పోషకలోప రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ బడుల్లో చదివే చిన్న పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేసే ందుకు రెడీ అవుతోంది. ఈ మేరకు తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. త్వరలో ప్రయో గాత్మక ప్రాజెక్టు ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశిం చారు.మారుమూల జిల్లాలు, ఏజెన్సీల్లోని కౌమార బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు అదనపు పోషకాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ



పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే ందుకు ప్రతిపాదనలు రెడీ చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈనెల 20న తెలంగాణ బడ్జెట్ ప్రవే శపెట్టనున్న నేపథ్యంలో శుక్రవారం (ఫిబ్రవరి 27) శిశు సంక్షే మశాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషనర్ శ్రుతి ఓజాతో కలిసి బడ్జెట్ కేటాయింపులు, అమ లవుతున్న పథకాలు, ఖర్చులు, చేపట్టే కార్యక్రమాలపై జిల్లా సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహి ంచారు.తెలంగాణలో కొత్తగా 2,199 అంగన్‌వాడీలకు కొత్త భవ నాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నారు. మిగతా భవనాలు వెం టనే పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. సాక్ష్యం అంగన్‌వాడీలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నా మని వెల్లడించారు. ములుగు జిల్లాలో ప్రయోగాత్మక ప్రాజెక్టులో భాగంగా అంగన్వాడీలకు వచ్చే చిన్నారులకు పాలు అందిస్తు న్నామని చెప్పారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీ ఫుడ్స్ ఛైర్మన్ ఫహీం, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# శారదా పీఠం భూములు హరీశ్ రావు ఆరోపణలు.. ప్రభుత్వం రియాక్షన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరి ంచింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్ , ఈఎల్ఎస్ఆర్‌ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది.ఓహెచ్‌టీ , సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. ం592 మీటర్ల ఎత్తులో భూభాగం – గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.

# ఖమ్మం భూదాన్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**ఖమ్మం :** నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదం ప్రస్తుతం తెలంగాణలో హాట్ టాఫిక్ మారింది. ఈనెల 24న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్కడి పేదల నిర్మాణాలను నేలమట్టం చేశారు. వందలాది ఇళ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అవి ప్రభుత్వ భూములని కొందరు రాజకీయ నాయకులు, దళారులు పేదల నుంచి డబ్బులు తీసుకొని అక్రమంగా ఈ స్థలాలను అంటగట్టారని అధికారులు ఆరోపిస్తున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం సామాన్లు సర్దుకోవడానికి సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని బాధితులు రోదిస్తున్నారు. వారికి అండగా ప్రతిపక్షాలు నిలుస్తున్నాయి. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఫైరవుతున్నారు.ఈ నేపథ్యంలో వినోబాభావే నగర్‌లో ఇళ్ల తొలగింపుతో గూడు కోల్పోయిన వారికి అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు సీఎం రేవంత్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో ఈ విషయంపై చర్చించారు. తొలగించిన ఇళ్ల వారీగా సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి నివేదిక అందించాలని సీఎం ఆదేశించారు. అందులో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని సూచించారు. ఇక భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూశాఖ విచారణలో నకిలీపత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగుచూశాయి. దీంతో పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వెలుగుమట్లలో అక్రమ నిర్మాణాల తొలగింపుతో రూ.250 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు.తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆదేశాలతో కూల్చివేత సమయంలో చేపట్టిన పంచనామా ప్రకారం అధికారులు సర్వే చేపడుతున్నారు. ప్రస్తుతం 100 కుటుంబాల సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లు కోల్పోయిన వారిలో ఖమ్మం స్థానికులు ఎంత మంది..? ఇతర జిల్లాలకు చెందిన వారు ఎందరు ఉన్నారనే లెక్కలు బయటకు తీస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే స్తోమత ఉందా, వారికి ఆస్తులు ఉన్నాయా వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాల వారీగా అర్హులను గుర్తించి వారికి ఎక్కడికక్కడ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

# వికారాబాద్‌లో విషాదం.. మనస్తాపంతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**వికారాబాద్ జిలా :** ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. కష్టపడి చదివి, పోలీస్ యూనిఫామ్ వేసుకుని సమాజానికి సేవ చేయాల్సిన ఒక మహిళా కానిస్టేబుల్ అర్ధాం తరంగా తనువు చాలించింది. వికారాబాద్ పట్టణంలోని గంగారం ప్రాంతంలో నివాసం ఉంటున్న దివ్య అనే మహిళా కానిస్టేబుల్, తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర

# మావోయిస్టు రహితంగా తెలంగాణ – గ్రేహౌండ్స్ ఎస్ఐబీ ఇక కనుమరుగు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
రాష్ట్రంలో మావోలే లేరని చెబుతున్నప్పుడు వారికోసమే పెట్టిన వ్యవస్థల అవసరం ఏముంటుందని ఇటీవల జరిగిన ఓ హైలెవల్ మీటింగ్‌లో ప్రభుత్వం ప్రశ్నించినట్లుగా సమాచారం. మరో పక్క వామపక్ష తీవ్రవాదంపై పోరాడేందుకు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విభాగాలను రద్దు చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసినట్లుగా తెలుస్తోంది.గ్రే హౌండ్స్ విభాగ రూపశిల్పి వ్యాస్ : బంగాల్‌లోని నక్సల్ బరిలో పుట్టిన నక్సలైట్ ఉద్యమం ఉమ్మడి ఏపీలోని శ్రీకాకుళంలో ప్రవేశించి అనంతరం మిగతా ప్రాంతాలకు ముఖ్యంగా తెలంగాణకు విస్తరించింది. అనతి కాలంలోనే ఈ ఉద్యమం ప్రభుత్వానికే సవాలు విసిరే స్థాయికి చేరింది. గెరిల్లా దాడులతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వీరిని అదే తరహాలో ఎదుర్కోవాలన్న ఉద్దేశంతో అప్పటి ఐపీఎస్ అధికారి వ్యాస్ గ్రేహౌండ్స్ విభాగానికి రూపకల్పన చేశారు. నాటి



తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి సహకారంతో దాదాపు 700 ఎకరాల్లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మావోయిస్టులు అడవుల్లో ఉండి ఏ విధంగా దాడులు చేస్తారో అలానే ఎదురు దాడులు చేసేవిధంగా కమాండోలకు శిక్షణ ఇస్తారు. పోలీస్ శాఖలో కొత్తగా జాయిన్ అయిన వారిలో ఆసక్తి గల మెరికల్లాంటి వారికి కఠిన తర్ఫీదునిచ్చి కమెండోలుగా తీర్చిదిద్దుతారు. అడవుల్లోని ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ, ఆరు రోజుల పాటు మనగలిగేలా, రాత్రీపగలు అనే తేడాలేకుండా కనీసం 20 కిలోమీటర్లు నడవగలిగే విధంగా, ప్రత్యేక ఆయుధాలను ఉపయోగించే విధంగా ట్రైనింగ్ ఇస్తారు. గెరిల్లా యుద్ధతంత్రంలో గ్రేహౌండ్స్ పాటు పలు దేశాలకు చెందిన నిపుణులు గ్రేహౌండ్స్ పనితీరును పరిశీలించారు.ప్రాణాలనూ లెక్కచేయకుండా : ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఎంతో రిస్క్? చేసి ఇక్కడ పనిచేయాల్సి ఉంటుంది. అందువల్ల గ్రేహౌండ్స్‌లోకి వచ్చేవారికి ప్రత్యేక అలవెన్సులు ఇస్తారు. సివిల్ పోలీసులతో పోల్చుకుంటే సీఐ స్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అరవై శాతం, డీఎస్పీ ఆపై స్థాయివారికి 50 శాతం అధికంగా జీతభత్యాలను చెల్లిస్తారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం లాంటివి జరిగితే ఎంత ఖర్చయినా ప్రభుత్వమే ఆ మొత్తాన్ని భరిస్తుంది.

# చేగుంట పోలశీపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**చేగుంట ఫిబ్రవరి 28 మెదక్ టుడే న్యూస్**




చేగుంట మండలశీ పొలంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవశీ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి ఆధ్వర్యంలో జరుపబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగుంట మండల ఎమ్మార్వో శివ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలందరూ ఐక్యత గా కలిసికట్టుగా గ్రామం అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉండాలని గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఎమ్మార్వో,ఆర్ ఐ మండల ఉన్నత అధికారులు ఉపసర్పంచ్ సత్య గౌడ్, వార్డు సభ్యులు యాట మౌనిక బాలకృష్ణ, మైలారం రాజు, చింతకాయల ప్రవీణ్, గరిగే మంజుల యాదగిరి, శేఖర్ గౌడ్,మాజీ సర్పంచులు నిర్మలసత్యం, కొండిమల్లేష్, గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు పులిమామిడి రాజు, కుమ్మరి యాదగిరి, తప్ప భాస్కర్, బుల్లి మల్లేష్ చింతకాయల కుమార్ శ్రీను నరేష్ మహేష్ కుమ్మరి వెంకటేష్ దొడ్ల సురేష్ యాటసత్యం కొండి సాదు కొండి పోసి మహేందర్ సిహెచ్ కిషన్ జోగు స్వామి జోగు కుమార్ కృష్ణ మధు గ్రామంలోనూ యువజన సంఘాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కల్తీ పాల ఘటన.. ఎనిమిది మంది పరిస్థితి ఆందోళనకరం



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 28:** రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాల ఘటనలో బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 15 మంది బాధితులు ఇంకా చికిత్స పొందుతున్నారు. వీరిలో ఎనిమిది మంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అలాగే 11 మందికి వెంటిలేటర్‌పై వైద్యులు డయాలసిస్ చేస్తున్నారు. బాధితులకు మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు (శనివారం) రాజమహేంద్రవరానికి వస్తున్నారు. కిమ్స్, అపోలో, ఏఐజీ వంటి ప్రముఖ ఆసుపత్రుల నుంచి నిపుణులు రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారువిశాఖపట్నం నుంచి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవి రాజ్ సూచనల మేరకు ముంబై నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ఇంజెక్షన్లతో పదిమంది బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు హెల్త్ బులిటిన్‌లో వెల్లడైంది. పాల వ్యాపారి గణేష్ నుంచి పాలు కొనుగోలు చేసిన 110 ఇళ్లలో 302 మంది ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది సమీక్షిస్తున్నారు. ఈనెల 15న వ్యాపారి గణేశ్వరరావు సరఫరా చేసిన పాలలో ఇథలీన్ గ్లైకాల్ రసాయనం కలిసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కల్తీ పాలు తాగిన వారిలో యూరిన్ బంద్ కావడంతో అనూరియా వ్యాధి నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# డిప్యూటీ సీఎం పవన్ కారు ధ్వంసం ఘటన.. అధికారులపై చర్యలు



**గుంటూరు, ఫిబ్రవరి 28:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంలోకి (శుక్రవారం) ఓ వ్యక్తి చొరబడి కారును ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఘటనకు భద్రతా వైఫల్యమే ప్రధాన కారణమని ప్రాథ మిక దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో భద్రతా విభాగం నుంచి ఐదుగురిని వెనక్కి పంపింది. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.పెంటారా వుతో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను మాతృ విభాగంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇంతకీ ఏం జరిగిందంటే..?మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంతోపాటు పవన్ కల్యాణ్ నివాసం ఒకే చోట ఉంటాయి. శుక్రవారం ఉదయం ఈ ప్రాంగణంలోకి ఓ వ్యక్తి ప్రవేశించాడు. ఈ విషయాన్ని కార్యాలయ సిబ్బంది ఒకరు గమనించి.. అతడిని ఆపే ప్రయత్నం చేశారు. అంతలో ఆ వ్యక్తి బయటకు పరుగుతీసి.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని వాహనం అద్దాలను ధ్వంసం చేశాడు. అతడిని వెంటనే భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.పోలీసుల విచారణలో నిందితుడు పొంతన లేని సమాధానాలు చెప్పాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి పేరు నారద నీలాద్రి అని పోలీసులు తెలిపారు. అతడి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఖాజూరుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. భద్రతా వైఫల్యం కారణంగానే ఈ దాడి జరిగినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్న వారిపై చర్యలు తీసుకున్నారు.

# ఏపీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్.. ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**విజయనగరం, ఫిబ్రవరి 28:** చీపురుపల్లి సీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. (శనివారం) చీపురుపల్లి చేరుకున్న సీఎంకు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సీహెచ్‌సీకి వెళ్లి.. అక్కడ విద్యార్థినిలతో ముచ్చటించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని వివరించారు. సీఎం సమక్షంలో 14 ఏళ్ల లోపు విద్యార్థినిలకు ఏఎన్ఎమ్‌లు వ్యాక్సిన్ వేశారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉపయోగాల గురించి విద్యార్థినిలకు వివరించి చెప్పారు సీఎం. క్యాన్సర్ రాకుండా రక్షణ కోసమే ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంజీవని కార్యక్రమంలో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డుల్లో వ్యాక్సినేషన్ డేటాను నమోదు చేయాలని సీఎం సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.

## తానా సేవలు అభినందనీయం: యార్లగడ్డ వెంకటరావు




**కృష్ణా జిల్లా, ఫిబ్రవరి 28 :** తానా సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు వ్యాఖ్యానించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సహాయంగా 'రైతు కోసం' కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం -- పొనుకుమాడు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.10 లక్షల విలువైన బ్యాటరీ ఆధారిత వ్యవసాయ స్ప్రేయర్లు, టార్పాలిన్‌లను 350 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు ఇక్కడి రైతుల కోసం ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తానా సంస్థ

# ఏపీ హైకోర్టుకు తొలి మహిళా చీఫ్ జస్టిస్‌గా లిసా గిల్ పేరు సిఫార్సు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తొలిసారి ఓ మహిళా న్యాయమూర్తి రాబోతున్నారు. హైకోర్టు తదుపరి సీజే (ప్రధాన న్యాయమూర్తి)గా జస్టిస్ లిసా గిల్ రానున్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం సమావేశమై.. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గిల్ పేరును కేంద్రానికి సిఫార్సు చేసింది. కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపితే.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ రికార్డు సృష్టించనున్నారు. ప్రస్తుత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పదవీకాలం ఏప్రిల్ 24తో ముగియనుంది. జస్టిస్ లిసా గిల్‌ను ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రెండు నెలలు ముందుగానే బదిలీ చేయాలని కొలీజియం నిర్ణయం తీసుకుంది. జస్టిస్ లిసా గిల్ ప్రస్తుత ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల నుంచి వైదొలిగిన మరుసటిరోజు నుంచి సీజేగా ప్రతిపాదిస్తూ సుప్రీం కోర్టు కొలీజయం సిఫార్సు చేసింది. లిసా గిల్ ప్రస్తుతం పంజాబ్-హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా (సీనియార్టీ పరంగా మూడోస్థానంలో) ఉన్నారు.లిసా గిల్ స్వస్థలం చండీగఢ్. ఆమె కార్మెల్ కాన్వెంట్‌లో చదివారు. అనంతరం హ్యూమానిటీస్‌లో డిగ్రీ పూర్తి చేశారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేసిన




లిసా గిల్.. 1990లో లాయర్‌గా పేరు నమోదు చేసుకొని, పంజాబ్-హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2014 మార్చి 31న లిసా గిల్ పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇప్పుడు అక్కడి నుంచి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాబోతున్నారు.ఏపీ హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వెళ్లే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఆయన ప్రమోషన్‌పై సుప్రీం కోర్టుకు వెళితే.. ఆయన స్థానంలో ఏపీ హైకోర్టు సీజేగా లిసా గిల్ సీజేగా బాధ్యతలు చేపడతారు.సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుడుతూ.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టుల్లో ప్రస్తుత సీజే పదవీ విరమణ కాలం ముగియడానికి రెండు నెలల ముందే.. కొత్త న్యాయమూర్తిని నియమించాలని ప్రతిపాదించి ంది. న్యాయ పరిపాలన వ్యవస్థను బలోపేతంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సుప్రీం కోర్టు కొలీజియం ప్రతిపాదించిన వారిని రెండు నెలలకు ముందుగానే ఆయా హైకోర్టులకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. ఇలా చేయడం ద్వారా సీజేగా బాధ్యతలు చేపట్టేలోపు న్యాయమూర్తి ఆ హైకోర్టు వాతావరణానికి అలవాటు పడతారని చెబుతున్నారు. అందుకే జస్టిస్ లిసా గిల్‌ను ముందు ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీ చేసి.. ప్రస్తుత సీజే పదవీ విరమణ తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా ఆమె బాధ్యతలు చేపట్టేలా కొత్త విధానానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు.

# గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లే రైతుల కోసం.. టిఫిన్, భోజనం పూర్తిగా ఉచితం

ఆసియాలోనే అతి పెద్దైన గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లే రైతులకు యాజమాన్యం తీపికబురు చెప్పింది. అన్నదాతల కోసం ఉచిత భోజనం పథకాన్ని ప్రారంభించారు. మిర్చి యార్డ్ ఛైర్మన్ కుర్రా అప్పారావు, కార్యదర్శి చంద్రిక ఉచిత భోజనాన్ని .. రైతులకు స్వయంగా వడ్డించారు. తెలుగు రాష్ట్రాల నుంచి గుంటూరు మిర్చి యార్డుకు ప్రతి రోజూ వందలాదిమంది రైతులు వస్తుంటారు. వారందరు భోజనం విషయంలో ఇబ్బంది పడకుండా ఈ ఉచిత భోజన సదుపాయం కల్పించారు. భోజనంతో పాటుగా టిఫిన్ కూడా అందిస్తున్నారు. రైతులకు అందించే ఆహారం విషయంలో రాజీపడేది లేదని.. ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తామంటున్నారు. మిర్చియార్డులో ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నందుకు రైతులు ఆనందం వ్యక్తం చేశారుగుంటూరు మిర్చియార్డు ఆసియాలోనే పెద్దది.. ప్రతీ ఏటా రూ.10 వేల కోట్లకు పైనే లావాదేవీలు జరుగుతాయని అంచనాలు ఉన్నాయి. భారీ విక్రయాలు జరుగుతున్నాయి.. ఏడాదికి దాదాపు 2 కోట్లు బస్తాలు యార్డుకు వస్తాయ. ఈ మిర్చి యార్డు ద్వారా 30 వేల మంది ఉపాధి పొందుతున్నారనంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. యార్డులో బస్తాలు దించేందుకు,



తూకం వేసేందుకు లారీల్లోకి లోడ్‌తో పాటుగా అన్‌లోడ్ చేయడం, కోల్డ్ స్టోరేజ్‌కు తరలించడం.. ఇలా స్థానికులు ఎన్నో పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. లారీల యజమానులు సరుకు రవాణా, డ్రైవర్లకు ఉపాధి పొందుతారు. యార్డు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంకులు ఇలా ఎంతోమంది ఉన్నారు.రైతుల కోసం ఉచితంగా భోజనం అందిస్తున్నామని.. ఓ మెనూను తయారు చేశామన్నారు గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు. భోజనం కూడా నాణ్యతగా ఉండేలా చూస్తున్నామన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు ఉడికించిన గడ్డు, పెరుగు అందిస్తామన్నారు మిర్చి యార్డు కార్యదర్శి చంద్రిక. రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటూ.. నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఏదైనా తప్పు జరిగితే చర్యలు తీసుకుంటా ామన్నారు. మర్చి యార్డులో ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. బయట తినాలంటే కనీసం రూ.100 వరకు ఖర్చవుతుందని.. యార్డులో ఉచితంగా భోజనం అందిస్తే తమకు ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. ు వచ్చి భోజనం కోసం 2 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి పరిస్థితి ఉండేదన్నారు. ఇక సంతోషంగా యార్డులోనే తింటామన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎం ఆఫీసులో భద్రతా వైఫల్యం.. ఐదుగురు సిబ్బందిపై వేటు.. అసలేం జరిగింది?

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయంలో చోటుచేసుకున్న తీవ్ర భద్రతా వైఫల్యం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం (డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్) లోకి ఒక గుర్తుతెలియని వ్యక్తి చొరబడి, అక్కడి వాహనాల అద్దాలను ధ్వంసం చేయడం సంచలనంగా మారింది. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. భద్రతలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఐదుగురు పోలీసు సిబ్బందిని అక్కడి నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.
భద్రతా వైఫల్యంపై కఠిన చర్యలుశుక్రవారం (ఫిబ్రవరి 27) మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ కార్యాలయంలోకి నీలాద్రి అనే వ్యక్తి అక్రమంగా ప్రవేశించాడు. పటిష్టమైన భద్రత ఉండే ఈ ప్రాంతంలోకి ఒక సామాన్యుడు అంత సులభంగా ఎలా ప్రవేశించాడనే అంశంపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా విభాగానికి చెందిన ఆర్ఐ పెంటారావుతో పాటు మరో



నలుగురు కానిస్టేబుళ్లను విధుల నుంచి తప్పించారు. వీరిని తక్షణమే తమ మాతృ విభాగంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉపముఖ్యమంత్రి వంటి అత్యున్నత స్థాయి నాయకుడి కార్యాలయం వద్ద ఇటువంటి నిర్లక్ష్యం తగదని హోం శాఖ స్పష్టం చేసింది.నిందితుడు ఎవరు? ఏం చేశాడు?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడి పేరు నీలాద్రి అని, అతను శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందినవాడని గుర్తించారు. పార్టీ ఆఫీసులోకి చొరబడిన నీలాద్రి, అక్కడే పార్క్ చేసి ఉన్న పవన్ కళ్యాణ్ కాన్వాయ్‌లోని వాహనాలపై దాడి చేశాడు. వాహనాల అద్దాలను ధ్వంసం చేయడంతో అక్కడున్న భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం నీలాద్రిని మంగళగిరి పోలీసులు రహస్యంగా విచారిస్తున్నారు. అతను ఎందుకు దాడి చేశాడు? దీని వెనుక ఎవరి ప్రోద్బలమైనా ఉందా? లేక మానసిక స్థితి సరిగ్గా లేక ఇలా చేశాడా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

# కాకినాడ బాణసంచా పేలుడు.. సహాయక చర్యలపై సీఎం ఆరా

**అమరావతి, ఫిబ్రవరి 28:** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ ప్రమాదంలో అధికారులతో సీఎం మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్‌లో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు




కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబుఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

**అనకాపల్లి జిల్లా, ఫిబ్రవరి 28:** రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్‌వ జీఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు.ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని



చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు.1750 మందికి ఉద్యోగాలు..రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.

**printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..**